# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

గురువారం 7 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 7, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 8




అశ్వారావుపేట టౌన్ : కొట్టుకుపోతున్న పంటను పరిశీలిస్తున్న రైతు



అశ్వారావుపేట టౌన్ : వరదనీటిలో తేలియాడుతున్న వరి పంట

# ముసురుకుంది!

- ఉమ్మడి జిల్లాలో చేతికొచ్చిన పంటలను ముంచిన 'మిగ్‌జాం'
- కల్లాల్లో పంటలను కాపాడుకునేందుకు రైతుల పాట్లు
- ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లు గౌతమ్, ప్రియాంక
- నేలకొండపల్లిలో గోడ కూలి దంపతుల మరణం
- క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన అధికారులు
- ఖమ్మం జిల్లాలో 83 వేలు, భద్రాద్రి జిల్లాలో 13,608 ఎకరాల్లో దెబ్బ తిన్న పంటలు

మిగ్‌జాం తుపాను రైతుల్లో గుబులు పుట్టించింది. రెండు రోజులుగా తుంపర్ల నుంచి ఈదురు గాలులతో మోస్తరు వర్షంగా మారి అన్నదాతను కోలుకోకుండా చేసింది. కోతకొచ్చిన వరి పనలు వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. కల్లాలు, రోడ్ల వెంట, కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షార్పణమైంది. టార్పాలిన్లు, పరదాలు కప్పినా కింది నుంచి ధాన్యం నీటిలో కొట్టుకుపోయింది. చేలల్లో చెట్లపై ఉన్న మిరప కాయలు, పత్తి పంట నానిపోయాయి. మొక్కజొన్న, వేరుశనగ, ఆయిల్‌పాం, అరటి, చెరకు తోటలు, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆరుగాలం శ్రమించి కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు కళ్లముందే వర్షంలో నీటి పాలవుతుంటే రైతుల గుండెలు అవిసిపోతున్నాయి. కొన్నిచోట్ల పూరిళ్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఖమ్మం జిల్లావ్యాప్తంగా రికార్డు స్థాయిలో సగటున 99.2 మి.మీ వర్షపాతం నమోదైంది. భద్రాద్రి జిల్లాలో సగటున 11 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రెండు జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక ఆల క్షేత్రస్థాయికి వెళ్లి వరద పరిస్థితిని అంచనా వేయడంతోపాటు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వర్షం పరిస్థితిని అంచనా వేస్తూ సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టారు.

*– ఖమ్మం, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/భద్రాద్రి కొత్తగూడెం (నమస్తే తెలంగాణ)*

లోపలి పేజీల్లో..



దమ్మపేట : తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు



అశ్వారావుపేట రూరల్ : ఉట్లపల్లిలో తుపాన్‌కు దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల



కూసుమంచిలోని గంగదేవి చెరువు వద్ద వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

## భరతమాత ముద్దుబిడ్డ అంబేద్కర్

### మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే తెల్లం, ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేల నివాళి



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు



ఖమ్మం : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పువ్వాడ, తాతా మధు, సండ్ర, రాములునాయక్, కమల్‌రాజు తదితరులు